క్లుప్తంగా

ముగిసిన అభయ నిస్వార్థ పరీక్ష



క్యూఆర్ కోడ్ ద్వారా ప్రశ్నపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్: ప్రతి సంవత్సరం వివిధ పోటీ పరీక్షలకు తర్ఫీదు ఇచ్చేందుకు ఉద్దేశించి పదో తరగతి విద్యార్థులకు నిర్వహించే అర్హత ఎంపిక పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఆదివారం స్థానిక ఎంజీఎం పాఠశాలలో నిస్వార్థ, ఏపీఎంటీఎఫ్ ఆధ్వర్యంలో హిందూపురం, లేపాక్షి, పరిగి, సోమందేపల్లి మండలానికి చెందిన 192 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా ఎంపికైన 60 మంది బాలురు, 60 మంది బాలికలకు రెండు నెలల పాటు శిక్షణ ఇస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఎంజీఎం పాఠశాల హెచ్ఎం సామ్రాజ్యం, అజీజియా హెచ్ఎం రంగనాయకులు, ఓరియంటల్ హెచ్ఎం పెన్నోబులం, నిస్వార్థ ప్రతినిధులు రాజశేఖర్‌రెడ్డి, సిద్దగిరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించండి



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

గుడిబండ: మండల కేంద్రంలోని మోరుబాగల్ గ్రామ సమీపంలో ఆదివారం సాయంత్రం ఎస్ఐ రాజకుళ్లాయప్ప, పోలీస్ సిబ్బంది వాహనాలను తనిఖీ చేశారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించని వాహనదారులకు జరిమానా విధించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడకూడదని, లేకపోతే చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. అక్రమంగా మద్యం, ఇతరత్రా నిషేధిత వస్తువులను అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ చంద్రశేఖర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు సామగ్రి అందజేత



పాఠశాలకు డెస్కులను అందజేస్తున్న ఐడీబీఐ బ్యాంకు సిబ్బంది

హిందూపురం టౌన్: మండల పరిధిలోని గోళ్లాపురం గుడ్డంపల్లి ప్రాథమిక పాఠశాలకు ఐడీబీఐ బ్యాంకు ఆధ్వర్యంలో రూ.లక్షన్నర విలువజేసే సామగ్రిని వితరణ చేశారు. ఆదివారం పాఠశాలలో ఎంఈఓ గంగప్ప అధ్యక్షతన గణతంత్ర వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఐడీబీఐ బ్యాంకు ఆధ్వర్యంలో పాఠశాలకు ఉపయోగపడేలా డ్యూయల్ డెస్కులు, చైర్లు, అల్మారాలు, తదితర వాటిని అందించారు. అలాగే పాఠశాలలోని తరగతి గదిని మరమ్మతు చేయించారు. ఐడీబీఐ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసులు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న వేణురెడ్డి తదితరులు

హిందూపురం: ట్రాన్స్‌కో కింద పనిచేస్తున్న విద్యుత్ మీటర్ రీడర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకుడు గుడ్డంపల్లి వేణురెడ్డి అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర విద్యుత్ మీటర్ రీడర్స్ సంఘం నాయకులు ఆయన్ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఫిబ్రవరి 20న జరిగే రాష్ట్ర సమ్మె కార్యక్రమానికి మద్దతు తెలపాలని కోరారు. మీటర్‌రీడర్స్ ఉద్యోగ భద్రత కోసం తమ వంతుగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని వేణురెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్ర విద్యుత్ మీటర్స్ సంస్థ రీడర్స్ సంఘం క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కురుబ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్‌వీ శివ, ధనుంజయరెడ్డి, కౌన్సిలర్ చంద్రశేఖర్ రెడ్డి, ప్రణయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచు మృతికి నివాళి

హిందూపురం: మండలంలోని కిరికెర పంచాయతీ మాజీ సర్పంచ్ బి.సత్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకుడు గుడ్డంపల్లి వేణురెడ్డి... సత్యనారాయణ మృతదేహం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు.

పలకలు, ప్లేట్లు పంపిణీ

గోరంట్ల: స్థానిక వినాయకనగర్‌లోని అంగన్వాడీ కేంద్రంలో ఆదివారం కాలనీకి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కురుబ రామ్మోహన్ దంపతులు చిన్నారులకు పలకలు, ప్లేట్లు పంపిణీ చేశారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రానికి అవసరమైన వస్తువులను అందజేశారు. అంగన్‌వాడీ వర్కర్ ఈశ్వరమ్మ, ఆయా అరుణ తదితరలు పాల్గొన్నారు.

రెపరెపలాడిన త్రివర్ణం



హిందూపురం: జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తున్న సరస్వతీ విద్యామందిరం విద్యార్థులు



అగళి: జెడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ర్యాలీ



హిందూపురం: కోర్టు ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న జిల్లా అదనపు న్యాయమూర్తి కంపల్లె శైలజ



పెనుకొండ కోర్టు ఆవరణలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న న్యాయమూర్తులు



మడకశిరలో జెండా ఎగరవేస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి



హిందూపురం: గాంధీజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న మున్సిపల్ చైర్మన్ బలరామిరెడ్డి



రొళ్ల: జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో జాతీయ జెండాను ఎగుర వేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు అనంతరాజు



పెనుకొండ: ఆర్డీఓ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ ఆనంద్‌కుమార్



రొద్దం: తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ నాగేంద్ర

- అన్ని ప్రాంతాల్లో ఘనంగా గణతంత్ర వేడుకలు
- మహనీయుల బాటలో నడవాలని వక్తల పిలుపు

సాక్షిబృందం: మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. అన్ని విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలపై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ముఖ్య అతిథులు గణతంత్ర దినోత్సవ విశిష్టతను తెలిపారు. తెల్లదొరలకు వ్యతిరేకంగా సాగించిన స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలర్పించిన మహనీయుల చరిత్రను వివరించారు.

» హిందూపురంలోని కోర్టు ఆవరణలో 76వ గణతంత్ర వేడుకలను నిర్వహించారు. జెండా వందనం చేసిన తర్వాత స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన మహనీయుల చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. జిల్లా అదనపు జడ్జి కంపల్లె శైలజ మాట్లాడుతూ ఎందరో పోరాట యోధుల త్యాగ ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. వారిని స్మరించుకొంటూ వారి ఆశయాలకు అనుగుణంగా ముందుకెళ్లాలన్నారు. సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్, అదనపు సీనియర్ జడ్జి లలితాలక్ష్మీ, స్పెషల్ జడ్జి రమణయ్య, బార్ అసోషియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్, కార్యదర్శి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

» పెనుకొండ పట్టణంలోని కోర్టు ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో సీనియర్ సివిల్ జడ్జి టి.వాసుదేవన్, జూనియర్ సివిల్ జడ్జి ముజిబ్ పసపల సయ్యద్, ఏజీపీ భాస్కరరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మువ్వన్నెల జెండా ఎగుర వేసి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు భారత రాజ్యాంగ ఔన్నత్యాన్ని కొనియాడారు.

» పావగడ మహాత్మాగాంధీ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన రిపబ్లిక్‌డే వేడుకల్లో ఎమ్మెల్యే హెచ్‌వీ వెంకటేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. భారత రాజ్యాంగ నిర్మాత డా బీఆర్ అంబేడ్కర్ భారత జాతికి అందించిన రాజ్యాంగాన్ని సంపూర్ణంగా అమలు చేసిన నాడే అంబేడ్కర్ ఆశయాలు నెరవేర్చినట్లని పేర్కొన్నారు. పెరేడ్‌లో విద్యార్థులు, పోలీసులు, హోం గార్డుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.

» పెనుకొండ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో గణతంత్ర వేడుక సందర్భంగా ఆర్డీఓ ఆనంద్‌కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. దేశ నాయకుల చిత్రపటాల వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. వారి సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



గోరంట్ల: తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ మారుతీప్రసాద్



పావగడ: గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్



అమరాపురంలో జాతీయ నాయకుల చిత్ర పటాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న విద్యార్థులు



నీలకంఠాపురం ఉన్నత పాఠశాలలో జాతీయ జెండాను ఎగరవేస్తున్న మాజీ మంత్రి రఘువీర



మడకశిర మండలం జిల్లేడుగుంటలో జాతీయ జెండాను ప్రదర్శిస్తున్న ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు



లేపాక్షి: మహనీయుల చిత్రపటాలతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

జగన్ సీఎంగా ఉంటే సంక్షేమ పథకాలు అందేవి

- మాజీ మంత్రి ఉషశ్రీచరణ్ ముందు ప్రజల ఆవేదన



కాఫీ విత్ వైఎస్సార్‌సీపీ లీడర్స్ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్

పరిగి: 'వైఎస్ జగనన్న ముఖ్యమంత్రిగా ఉండుంటే ఈపాటికి తమకు అనేక సంక్షేమ పథకాలు అందుండేవి. సూపర్ సిక్స్ అంటూ కూటమి ప్రభుత్వం మోసం చేసింది' అంటూ పరిగి మండలం మోదా గ్రామ ప్రజలు వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని మోదాలో ఆదివారం నిర్వహించిన 'కాఫీ విత్ వైఎస్సార్‌సీపీ' కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఉషశ్రీ చరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వమేర్పడి ఏడు నెలలు గడిచినా నేటికీ ఏ ఒక్క పథకం అందలేదని రత్నమ్మ అనే మహిళ ఉషశ్రీ చరణ్‌కు తెలిపారు. గత ప్రభుత్వంలో తన భర్తకు ఆపరేషన్ ఉచితంగా చేయడంతో కుటుంబమంతా ఆరోగ్యంగా, ఆనందంగా ఉన్నామన్నారు. అలాగే ఉచిత బస్సు ప్రయాణాన్ని ఇస్తామని చెప్పి నేటికీ ఆ పథకాన్ని అమలు చేయడం లేదని మహిళలు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉషశ్రీచరణ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడు నెలలు గడవకముందే ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. ఏ ఒక్క సంక్షేమ పథకం అమలు చేయకపోవడమే దీనికి కారణమన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, జగనన్న ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి పూర్వవైభవం తెస్తారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నరసింహమూర్తి, ఎంపీటీసీలు నారాయణరెడ్డి, హనుమంతు, మండల, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రి సవితను బర్తరఫ్ చేయాలి

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప



మడకశిర: పెనుకొండలో మంత్రి అనుచరులు సనాతన ధర్మాన్ని కాలరాసినా ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రశ్నించకుండా ఎక్కడున్నారని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప ఒక ప్రకటనలో ప్రశ్నించారు. రాష్ట్ర మంత్రి సవిత అనుచరులు సనాతన ధర్మాన్ని మంట గలిపారని విమర్శించారు. అయినా ఉప ముఖ్యమంత్రి పట్టించుకోకపోవడం దారుణమన్నారు. పెనుకొండలో మతాల మధ్య చిచ్చు పెడుతున్న మంత్రి అనుచరులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శివమాల వేసుకున్న వ్యక్తిని చెప్పు కాలితో తన్ని దాడి చేయడం క్షమించరాని విషయమని తెలిపారు. మంత్రి అండతోనే దాదు అనే వ్యక్తి రెచ్చిపోయారని, వెంటనే మంత్రి సవితను మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. న్యాయం కోసం నిరసన తెలుపుతున్న విశ్వ హిందూ పరిషత్ కార్యకర్తలు, శివమాలధారులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం హేయమన్నారు. టీడీపీ వర్గీయులు దాడులు చేసినా పట్టించుకోకుండా, వైఎస్సార్‌సీపీ శ్రేణులపై మాత్రం తప్పుడు కేసులు నమోదు చేస్తూ వేధిస్తున్నారన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

క్షమాపణ చెప్పకపోతే ఉద్యమిస్తాం



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు శేఖర్‌స్వామి

పెనుకొండ: పట్టణంలో శివమాలధారణ చేసిన శ్రీనివాసులుకు టీడీపీ మైనార్టీ నాయకుడు దాదా బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేకపోతే ఉద్యమిస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు జీఎం.శేఖర్ స్వామి తెలిపారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాల ధరించిన వ్యక్తిపై అకారణంగా దాడి చేయడం దాదు అహంకారానికి నిదర్శనమన్నారు. ఈ వ్యవహారంలో పోలీసులు వ్యవహరించిన తీరు కూడా సక్రమంగా లేదన్నారు. పోలీసులు సోమవారంలోగా దాదుతో ఆటోడ్రైవర్ శ్రీనివాసులుకు క్షమాపణలు చెప్పిస్తామని హామీ ఇచ్చారని, ఒకవేళ హామీ నిలుపుకోలేకపోతే బీజేపీ, వీహెచ్‌పీ, హిందూ సంఘాలతో కలసి ఉద్యమం చేస్తామన్నారు. నాయకులు గోపీనాథ్, రవి, హనుమంతు, , రామాంజినేయులు, రామకృష్ణ, ముత్యాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంయమనం పాటించండి

పెనుకొండ పట్టణంలో జరిగిన ఘటన బాధాకరమని, ప్రజలు సంయమనం పాటించాలని మంత్రి సవిత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జరిగిన సంఘటనను కులమతాలకు ఆపాదించవద్దన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదన్నారు. జరిగిన ఘటనపై ఇప్పటికే విచారణకు ఆదేశించామన్నారు.

కఠిన చర్యలు తీసుకోండి

పెనుకొండ పట్టణంలో శనివారం జరిగిన ఘటన దురదృష్టకరమని ఎంపీ పార్థసారథి అన్నారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పెనుకొండలో హిందూ, ముస్లింలు అన్నదమ్ముల్లా కలసి మెలసి జీవిస్తున్నారని, ఈ నేపథ్యంలో ఈ ఘటన జరగడం బాధాకరమన్నారు.

సంక్షిప్త సమాచారం

అగ్నికి ఆహుతైన పంట



కాలిపోతున్న ఆముదం పంట, నీలగిరి చెట్లు

హిందూపురం అర్బన్: పట్టణ సమీపంలోని కొటిపి రోడ్డులో రైతు కల్లూరు ఆదినారాయణరావుకు చెందిన పొలంలో సాగు చేసిన ఆముదం పంట ఆదివారం అగ్నికి ఆహుతైంది. ఆకతాయిలు కావాలనే పంటకు నిప్పు పెట్టారని బాధిత రైతు వాపోయారు. పంటతో పాటు కంచె చుట్టూ ఉన్న పెద్ద నీలగిరి చెట్లు సైతం కాలిపోతున్న విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలు ఆర్పే ప్రయత్నం చేసినా అప్పటికే 80 శాతం పంట కాలిపోయింది.

త్రుటిలో తప్పిన ప్రమాదం

రొళ్ల: మండల పరిధిలోని రొళ్లకొండ సమీపంలో 544ఈ జాతీయ రహదారిపై ఉన్న టోల్‌ప్లాజా వద్ద ఆదివారం సాయంత్రం ఓ కారు డివైడర్‌ను ఢీకొట్టింది. మడకశిర మండలం నీలకంఠాపురం నుంచి చిక్కమంగళూరుకు తిరిగి వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. వేగంగా వస్తున్న కారును డ్రైవర్ నియంత్రించపోవడంతో డివైడర్‌ను ఢీ కొంది. నాలుగు మీటర్ల ముందుకు వెళ్లి ఉంటే టోల్‌ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన నగదు వసూలు చేసే రూమ్‌ను ఢీ కొని ఉండేదని స్థానికులు తెలిపారు.

ఐదుగురికి గాయాలు

హిందూపురం అర్బన్: పట్టణంలోని పులమతి రోడ్డులోని కంచా కళ్యాణ మంటపం సమీపంలో ఆదివారం రాత్రి రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్నాయి. ఈ ఘటనలో లక్ష్మీనారాయణ, నాగమునెమ్మ, కలీద్, రామన్న, భాగ్యమ్మ గాయపడ్డారు. ఘటనా స్థలం వద్ద ఎదురెదుగా వచ్చిన వాహనాలు ఢీకొన్నట్లు స్థానికులు తెలిపారు. క్షతగాత్రులను ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

అభివృద్ధి అంశాలపై చర్చ

హిందూపురం: వాల్మీకి సేవా సంఘం కార్యవర్గ సమావేశం ఆదివారం పట్టణంలో జరిగింది. ఈ సందర్భంగా అభివృద్ధి అంశాలపై సభ్యులు చర్చించారు. వాల్మీకి ఆలయ ప్రారంభోత్సవం, హాస్టల్ నిర్మాణం, కళ్యాణ మండపంలో గదుల కొరత తదితర వాటిపై సమాలోచనలు జరిపించారు. గౌరవ అధ్యక్షుడు ఆదినారాయణప్ప, అధ్యక్షుడు వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి నరసింహమూర్తి పాల్గొన్నారు.

In the Court of the Senior Civil Judge, Penukonda

O.S No. : 44/2023

Between :

Krishna Reddy and others ... Plaintiffs

and

Ranga Reddy and others ...Defendants

పై నెంబరు దావాలోని 29వ ప్రతివాదికి దావా సమన్సు

To,

D 29: Mavati Padmavathi W/o M.Akkulappa, D.No. 5-61, Main Road, Gownipalli, Gorantla Mandalam, Cell No: 9491710525.

యిందుమూలముగా నీకు తెలియచేయడమేమనగా పై నెంబరు దావాలోని వాదులు దావా షెడ్యూలు దాఖలా ఆస్తులు విభాగమునకు గాను పై కోర్టులో పై నెంబరు దావాను దాఖలు చేసినారు. సదరి విషయములై నీకు ఏమైనా ఆక్షేపనలు వున్న ఎడల నీవు 4-2-2025వ తేదీన ఉదయం 10-30 గం॥లకు పై కోర్టులో ఖుద్దునగానీ వకీలు ద్వారాగానీ హాజరై నీ వాదనను కోర్టు వారికి తెలుపుకొనవలెయును. లేని ఎడల నీ పరోక్షమందు పై దావాను తీర్మానము చేయుదురని యిందుమూలముగా నీకు తెలియచేయడమైనది.

(By order of the Court)

జి. మదన్‌మోహన్ రెడ్డి

వాదులపరం వకీలు, పెనుకొండ

సేవకు పట్టం

సాక్షిబృందం: జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో రిపబ్లిక్‌డే వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగానే కలెక్టర్ చేతన్ ఉత్తమ ఉద్యోగులకు అవార్డులను ప్రదానం చేశారు.



కలెక్టర్ చేతన్ చేతుల మీదగా ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న ఎంపీడీఓ నరేష్‌కృష్ణ



కోమరేపల్లి పంచాయతీ కార్యదర్శి రమ్య



బీసీ హాస్టల్ వార్డెన్ సికిందర్‌బాషా

వడ్డెర్లు అన్ని రంగాల్లో రాణించాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

మడకశిరరూరల్: వడ్డెర కులస్తులు అన్ని రంగాల్లో రాణించి ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు పేర్కొన్నారు. స్థానిక వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని ఏఆర్ రొప్పంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుడు, వడ్డెర కులస్తుల ఆరాధ్య నాయకుడు వడ్డే ఓబన్న విగ్రహాన్ని ప్రతిష్టించారు. కార్యక్రమంలో పావగడ ఎమ్మెల్యే వెంకటేష్ , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, వడ్డెర సంఘం నాయకులు దేవేళ్ల మురళి, రాయపాటి అరుణ, అంజినప్ప తదితరులు పాల్గొన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ

పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని వెంకటరెడ్డిపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆదివారం కొండాపురం గురురాజ స్వామి నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. హెచ్ఎం ఆనందమ్మ, ఎస్ఎంసీ చైర్మన్ రవీంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

హిందూపురం డివిజన్

9912220717, 9912220723

9705346587, 9912220726